24

# సంఘ విస్తరణ

## యూదయ సమరయ యందంతట మరియు అన్య జనులలోనికి త్రిప్పబడడం క్రీ.శ. 35-45 (అపొ. 8-12)

**1. సమరయకు విస్తరించుట (8:1-25).** – "యెరూషలేము మొదలుకొని" (లూకా 24:47) అనేది నెరవేర్చబడింది. చివరి ఆదేశంలో సూచింపబడిన భౌగోళిక మార్గాల లకును వెళ్లవలసిన సమయం ఆసన్నమయ్యింది (అపొ. 1:8). అయితే మనుష్యుల కోపోద్రేకముతో బలవంత పెట్టబడేవరకు ఏ కదలిక జరుగలేదు; దేవుని సంకల్పంతో మానవ ఏర్పాట్లు పెనవేయబడినవన్న దానికి మరొక ఉదాహరణ. స్తెఫనును హత్య చేయడంతో హంతకుల తృష్ణ తీరలేదు. అది పెద్దపులికి రక్తమును రుచి చూపినట్టే అయ్యింది. గతపు హింసలు సాధువుగా ఉండేవి. ఇప్పుడైతే పరిసయ్యులు, సద్దూకయ్యులు, యాజకులు, జనులతో కూడా బాల్య దశలోనున్న సంఘానికి విరోధంగా తిరిగారు. దానికి ఫలితం సువార్త జ్వాలాగ్నిని ఆర్పడం కాదు, కాని క్రొత్త కేంద్రాలలో దానిని రగిలించడమే అయ్యింది. అపొస్తలులు మాత్రమే యెరూషలేములో నిలిచిపోయారు. చెదరిపోయిన శిష్యులెందరో వారందరు సువార్త వాక్యాన్ని ప్రకటించనారంభించారు, యూదయ సమరయ యందంతట ప్రకటింపబడింది. ఒకే ఒక వ్యక్తి యొక్క ప్రయాసలు మనకు తెలుపబడ్డాయి. ఏడుగురు పరిచారకులలో ఒకడైన ఫిలిప్పు సువార్తను సమరయకు కొనిపోయాడు. ఆరువందల సంవత్సరాలు సమరయులు వేరైన ప్రజలుగా భద్రపరచ బడ్డారు. అందులో దేవుని కరుణా హస్తముంది. వారు అటు యూదులో యిటు అన్యజనులో కారు. వారు అటు యిటు కానివారు. దాదాపు పెంతెకొస్తు దినంలాంటి[1] ప్రదర్శనలు ఫిలిప్పు పరిచర్యలో తొంగి చూచాయి. మరియు ఆ ప్రాంతంలో పేరు తెలియబడని స్త్రీ తన పట్టణంలో అనేకులను ప్రభువునందు విశ్వాసముంచేలా చేసింది, ఇప్పుడైతే ప్రభువు శిష్యునిచే సంపూర్ణ సువార్త ప్రకటింపబడుచుండగా జనసమూహాలు సంతోషంతో అంగీకరిస్తున్నారు. సీమోను అనే భయంకరమైన గారడీవాడు మార్పు చెందినవారిలో ఉన్నాడు. ఫిలిప్పు సువార్త ప్రకటించుతూ అద్భుత కార్యాలు చేయగలిగియున్నాడుకాని, మానవాతీతమైన శక్తులను యితరులకు పంచలేకయున్నాడు. ఆ శక్తి అపొస్తలులకు మాత్రమే చెందుతుంది. సమరయకు సువార్త క్రొత్తగా వెళ్లినందున అపొస్తలులు దాని సందర్శించడం తగినంత ప్రాముఖ్యతయైయుంది. పేతురు యోహానులు వెళ్లారు, పనితో తృప్తి పొందినట్టున్నారు. ఆత్మను పొందేలా వారు శిష్యుల మీద చేతులుంచారు. అధికారంకొరకు గారడీ సీమోనుకున్న పాత వాంఛ తిరిగి వచ్చినట్టుంది; పరిశుద్ధాత్మను

యివ్వగలిగే అధికారం తనకిమ్మని పేతురుకు డబ్బు యివ్వబోయి, తన పాపములకు అపొస్తలుని కఠినమైన గద్దింపును విన్నాడు. నేటివరకు బోధకులకు సంబంధమైన పదవులను కొనడాన్ని సీమోను పేరును అనుసరించి "సైమనీ" అని అంటారు

**2. నపుంసకుని మార్పు** (అపొ. 8:26-40). – ఐతియోపీయుల రాణియైన కందాకే క్రింద మంత్రియై ఆమె ధనగారమంతటి మీదనున్న నపుంసకుడు యెరూషలేముకు ఆరాధించడానికి వెళ్లి గృహోన్ముఖుడయ్యాడు. ఫిలిప్పు గాజా మార్గంలో వెళ్లేలా దేవునిచే నడిపించబడ్డాడు. వారి మార్గాలు కలిసికున్నాయి. ఆ కోశాధికారి యెషయా గ్రంథాన్ని చదువుతున్నాడు, ఫిలిప్పును వచ్చి తనతో కూర్చుండి ఆ ప్రవచనాన్ని వివరించుమని అతడు కోరాడు. ఫిలిప్పు అతనికి ప్రభువైన యేసును ప్రకటించాడు. దానికి ప్రతిఫలంగా నపుంసకుడు బాప్తిస్మం కావాలని కోరుతున్నాడు. రథం నిలుపబడింది. వారిద్దరు నీళ్లలోనికి దిగారు, ఫిలిప్పు మార్పు చెందినవానికి బాప్తిస్మమిచ్చాడు, క్రొత్తగా కనుగొన్న తన విశ్వాసంనందు అతడు ఆనందించుచూ వెళ్లాడు. అతడు అన్యజనుడైయుండే అవకాశ ముంది. అలాగైయున్నట్టయితే, అన్యజనుల లోకానికి యిది యొక రహస్యమైన మార్పు, యెరూషలేము దృష్టిని అది ఎంత మాత్రమును ఆకర్షించనేరదు, ఎందుకంటే అది నిర్మానుష్య ప్రదేశంలో జరిగింది, అందులో ఏ సాంఘీక సంబంధాలులేవు. పైగా ఆ సమయంలో అది యెరూషలేములో తెలిసియుండదు. అయినా అతడు గ్రీకు భాష మాట్లాడే యూదుడై ఉండడానికి ఎక్కువ అవకాశముంది, వారిలో ఎక్కువమంది నెహెమ్యావలె అన్యజనుల దేశాల్లో పెద్ద పదవుల్లో ఉన్నారు. ఫిలిప్పు కైసరయకు తిరిగి వస్తాడు, అనేక సంవత్సరాల తరువాత మనం అతన్ని అక్కడ కలిసికొంటాం.

**3. సౌలు యొక్క మార్పు మరియు అతని ఆరంభ ప్రయాసలు** (9:1-30). – సౌలు మార్పు పెంతెకొస్తు తరువాత క్రైస్తవ్యపు చరిత్రలోనే ప్రాముఖ్యమైన సంఘటనయై యున్నది. లూకాచేతను (అపొ. 9), యూదుల మూకకు పౌలుచేతను (అపొ. 22), తిరిగి పౌలుచేతనే అగ్రిప్ప ఎదుట (అపొ. 26) ఈ కథ ముమ్మారు మనకు చెప్పబడింది. మరి యింకా ఏ యితర అపొస్తలులకంటెను, ఆరంభ సంఘంలో పౌలు తన ముద్రలను నొక్కి వెళ్లాడు. లూకా సువార్త రచన మరియు కార్యగ్రంథంతో కలిపి – రెండును ఆత్మ ప్రేరేపణవలన వ్రాయబడి యుంటాయి – అందులో పౌలు డైరక్షన్ ఉంటుంది – సగంకంటే ఎక్కువ క్రొత్త నిబంధన పౌలు రచనలకు చెందిందే.

మూడవ హింస ఆరంభమందు సౌలును మనం యెరూషలేములో విడిచి వచ్చాం. అతడు దానికి ప్రాణమైయున్నాడు. అతడు ఏ పని చేసినా, తన శక్తియంతటితో చేసేవాడు. సువార్త యితర కేంద్రాలకు వెళ్లేలా తన పని కొనసాగేవరకు దేవుడు అతనిని పని చేయనిచ్చాడు; అయితే అతని క్రూరమైన అసహనం దూరంగా ఉన్న దమస్కుకు కొనిపోవాలనుకొనే సమయం వచ్చినప్పుడు, దేవుడు తన చేతిని అతనిపై మోపాడు. తనకు పరిచారకునిగాను సాక్షిగాను ఉండునట్లు ప్రభువు అతనికి ప్రత్యక్షమయ్యారు (అపొ. 26:16), అంటే, అపొస్తలునిగా; గుడ్డివానిగా – అతని దమస్కులోనికి పంపారు. అక్కడ అతడు మూడు దినాలు ఉపవాసముండి ప్రార్థించిన మీదట, అననియ అనే శిష్యునిచే బాప్తిస్మంపొందాడు. గలతీయులకు మొదటి అధ్యాయంతో అపొ. 9తో కలిపి,

అతడు వెంటనే దమస్కులో ప్రకటిస్తున్నట్టు మనం నేర్చుకుంటాం; మూడు సంవత్సరాలు అరేబియాకు వెళ్లాడు; తిరిగి దమస్కుకు వచ్చాడు. తాను ముందుగా రేపిన హింసవంటి దానినే ఎదుర్కొనడానికి; యెరూషలేమునకు తప్పించుకుపోయాడు; అక్కడ అతని నమ్మని శిష్యులకు బర్నబా ద్వారా పరిచయం చేయబడ్డాడు; యూదులు కుట్ర పన్నగా, దేవుని వద్దనుండి దర్శనం వచ్చేవరకు యెరూషలేములో అతడు ధైర్యముగా బోధించాడు (అపొ. 22:17-21), అక్కడనుండి తనకు సొంతమైన తార్సునకు పంపబడ్డాడు. అతడెక్కడ ఉన్నా పౌలు పనివాడే అయ్యుండాలి; అయితే కొన్ని సంవత్సరాలవరకు తన ప్రయాసలపై ఎరుగబడని స్థితి నిలిచి యుండింది.

**4. అన్యజనులవైపు తిరుగుట.** - A. పేతురు ద్వారా; కొర్నేలీ మార్పు (10). - మన చరిత్రలో క్రొత్త మలుపు తిరుగుడుకు మనం వచ్చాం. సంఘము తన బాల్యానికి సంబంధించిన యూదుల పొత్తి గుడ్డలను చింపివేయవలసి యుంటుంది. యూదులు సమరయుల మధ్య ఉన్నదానికంటే, యూదులు అన్యజనులనే వారిమధ్య అగాధం ఎక్కువ వెడల్పుగా ఉంది. అది పూడ్చబడింది. ముఖ్య సంభవాలు జరిగే కాలానికి సహజంగా ఒకరి హృదయంకొరకు మరొకరి హృదయాన్ని నెమ్మదిగా సిద్ధపరచుతూ ఉంటాడు. ఇక్కడ అదే విధంగా ఉంది.

**ఎ. కొర్నేలీని సిద్ధపరచడం.** - పాలస్తీనాకు రాజకీయ ముఖ్యపట్టణమైయున్న కైసరయ వద్ద, కొర్నేలీ అనే పేరుగల రోమా శతాధిపతి ఉన్నాడు. సున్నతి లేని అన్యజనుడైనా, అతడు దేవునియందు, విశ్వాసముగలవాడు; భక్తిగలవాడు, నీతిమంతుడు, ధర్మకార్యాలు చేసేవాడు. సీమోను పేతురు కొరకు యొప్పేయొక్క సముద్రపు దరికి మనుష్యులను పంపి పేతురు అను సీమోనును పిలిపించుకోమనే దర్శనం అతనికి కలిగింది. అతడు వచ్చి రక్షింపబడే మాటలను తెలియజేస్తాడు.

**బి. పేతురును సిద్ధపరచడం.** - సమరయనుండి యెరూషలేమునకు వచ్చిన పేతురును వదలి వచ్చాం. తరువాత మనమతన్ని ఐనెయను స్వస్థపరచిన లుద్దలో చూశాం. అక్కడనుండి దొర్కా మరణ సందర్భంగా అతడు యొప్పేకు పిలువబడ్డాడు. ఇక్కడ అతడు దొర్కాను బ్రతికించాడు; ఇక్కడ కొర్నేలీ పంపిన వర్తమానికులు అతన్ని కలిసికొన్నారు. అయితే పేతురు సహితము ఈ సంఘటనకు సిద్ధపరచబడవలసియుంది. ఏ మనిషిని అపవిత్రుడని, సామాన్యుడని పిలువ వద్దని దర్శనం ద్వారా పరలోకంనుండి అతడు బోధించబడ్డాడు, కొర్నేలీ యింటికి పొమ్మని ఆత్మ అతనికి ఆజ్ఞాపించాడు. కొర్నేలీ తన యింటివారిని, తన స్నేహితులను కలుసుకున్నాడు. పేతురు వారికి ప్రసంగించాడు, బాప్తిస్మం ద్వారా వారిని సంఘంలోనికి చేర్చుకున్నాడు.

**సి. సంఘటన సరియైనదని వాదింపబడింది.** - యెరూషలేములో ఉన్న కఠినమైన పట్టుదలగల శిష్యులకు అది కలవరపెట్టే సంభవమయ్యింది. సున్నతి లేని అన్యజనుల యింటి వారితో మతపరమైన సాంఘిక బాంధవ్యాలు కలిగియుండడం బాధ్యత అనే ప్రతి నియమాన్ని అతిక్రమించడమే ఔతుంది. (ఇది యూదుల మధ్య తరతరాలుగా వస్తుంది). మరియు తాను యెరూషలేమునకు తిరిగి వచ్చినప్పుడు, దానికి సంజాయిషి యివ్వడానికి పేతురు పిలువబడ్డాడు. అయితే దేవుడే అతనికి బదులిచ్చాడు. సాధారణమైన

పద్ధతికి భిన్నంగా, మానవాతీతమైన విధంగా ఆత్మ, వారి బాప్తిస్మానికి ముందు కొర్నేలీ యింటివారి మీదికి దిగి వచ్చాడు, వారిని అంగీకరించినట్టు అది దైవికమైన దస్తావేజుగా నిలిచింది. అది "అన్యజనుల పెంతెకొస్తు"; ఈ క్రొత్త చీలికపై దేవుని ముద్ర, అందువలన, సంఘంచే వారు ఆనందంగా గుర్తించబడ్డారు.

B. హెల్లేనీయుల ద్వారా (11:19-30). – ఇలాటి సంభవాలు జరుగుచుండగా, అన్యజనుల లోకంలో చాలా దూరంగా దండయాత్ర చేయడానికి, దేవుడు సంఘాన్ని సిద్ధపరచుతున్నాడు. పౌలు కావించిన హింసవలన పారిపోయినవారు ఫినీకే, కుప్ర, అంతియొకయవరకు సువార్తను కొనిపోయారు. మొదట వారు యూదులకు మాత్రమే ప్రకటించారు. హెల్లేనీయులు జాతి అనే ఆటంకాన్ని పడద్రోసి, అన్యజనులకు సువార్త ప్రకటిస్తున్నారన్న సమాచారం త్వరలోనే యెరూషలేము చేరుకుంది. వెంటనే హెల్లేనీయుడైన బర్నబాను వారు అంతియొకయవరకు పంపారు.

ఎ. క్రొత్త నాయకుడు, క్రొత్త కేంద్రం. – బర్నబా ఆ పనిని ప్రోత్సహించడం మాత్రమేగాక, సౌలుకొరకు అతడు తార్సుకు వెళ్లాడు. సౌలును యెరూషలేములో శిష్యులకు పరిచయం చేసినవాడు బర్నబాయేనని జ్ఞాపకం ఉంచుకోవాలి. "ఒరిజినల్‌గా పౌలును కనుగొన్నవాడు అతడేనని చెప్పవచ్చు." చివరిగా మనిషికొరకు స్థలం కనుగొనబడింది, మనిషి స్థలంకొరకు కనుగొనబడ్డాడు. ఆసియాలో నాగరికతకును జనాభాకును అంతియొకయ గొప్ప కేంద్రమైయుంది; పౌలు బహు విశాలమైన, సంఘంలో బహు బలముతో కూడినవాడై యున్నాడు. పౌలు అంతియొకయకు వచ్చిన నాటనుండి, పేతురును యెరూషలేమును వెనుకబడ్డాయి; పౌలు అంతియొకయ ముందుకు వచ్చాయి. క్రొత్త కేంద్రం, క్రొత్త నాయకుడు వృద్ధి చెందారు. యెరూషలేము అందలి నాయకులకంటె, అంతియొకయ దాని నాయకుడును లోక వ్యాప్తమైన సువార్తకు శ్రేష్ఠముగా తగిపోయినట్టున్నాయి.

బి. క్రొత్త పేరు. – "మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి" (అపొ. 11:26) అని గుర్తింపదగినట్టు చెప్పబడింది. ఈ పేరు యెరూషలేములో ఉద్భవించియుండేదికాదు. అక్కడున్న శిష్యులందరు యూదులు, తక్కిన యూదుల్లోనుండి అన్యజనులచే అరుదుగా వేరుచేయబడతారు. అంతియొకయలోని శిష్యుల సముదాయం అన్యజనులలోనుండి ఆకర్షింపబడినవారు. వారు యూదులనుండియు అన్యజనుల నుండియు తీవ్రంగా వేరు చేయబడినవారు. ఆ పేరు తప్పక అవసరమును తగినదియునై యున్నది.

**5. యూదులనుండి నాల్గవ హింస.** – పౌలు యొక్క సువార్త ప్రయాణాల కథనాన్ని వెంబడింపకముందు, యెరూషలేములోని వ్యవహారాలలో మరొక చిన్న క్షణ దర్శనాన్ని లూకా యిస్తున్నాడు. బేత్లెహేము చంటి బిడ్డలను సంహరించిన హేరోదుకు మనమడును, బాప్తిస్మమిచ్చు యోహానును తల కొట్టించిన (అంతిప) హేరోదుకు సహోదరుని కుమారుడైన హేరోదు అగ్రిప్ప I, హేరోదుల పారంపర్యానికి నమ్మకమైనవాడై క్రూరమైన హింసను ప్రారంభించాడు. హతసాక్షియవ్వడంతో అపొస్తలుడైన యాకోబు తన శ్రమల బాప్తిస్మాన్ని పొందాడు (మత్తయి 20:22). ఆలాటి గతినే చెరసాలలో పేతురు ఎదుర్కొన సిద్ధంగా ఉన్నాడు. అప్పుడు సంఘ ప్రార్థన ద్వారా, దేవుని దూత పరిచర్య చేయడం ద్వారా

అతడు విడిపింపబడి, యింకా అనేక సంవత్సరాల ప్రయాసకొరకు బ్రతికింపబడ్డాడు. హేరోదు (క్రీ.శ. 44లో) చాలా హీనమైన వ్యాధితో చచ్చాడు; "అయితే దేవుని వాక్యము ప్రబలమై వ్యాపించుచుండెను" (అపొ. 12:24).

సూచన

[1] అపొ. 2లో పెంతెకొస్తు దినాన జరిగిన అద్భుతములను పరిశీలించు.